క్లుప్తంగా

చీఫ్‌విప్ ముదునూరిని కలిసిన సర్పంచ్‌లు



ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజును సత్కరిస్తున్న సర్పంచ్‌లు

నరసాపురం: రెండు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకోవడంతో నరసాపురం మండలానికి చెందిన పలువురు వైఎస్సార్ సీపీ సర్పంచ్‌లు శుక్రవారం ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజును ఆయన నివాసంలో కలిశారు. ముదునూరికి శాలువాకప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ముదునూరి వారితో మాట్లాడుతూ తమతమ ప్రాంతాల్లో, గ్రామాల్లో పార్టీని మరింత పటిష్టం చేయడానికి సర్పంచ్‌లు కృషి చేయాలని సూచించారు. మరికొన్ని నెలల్లో ఎన్నికలు సమయం కూడా ఆసన్నమవుతుందని చెప్పారు. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. వలంటీర్లతో పాటు ప్రజలకు అండగా ఉండేందుకు గృహసారథులను నియమించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి ఆకస్మిక తనిఖీ

మొగల్తూరు: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ ఆకస్మి క తనిఖీ చేశారు. ఆసుపత్రి ల్యాబ్‌ను పరిశీలించి రికార్డు లు తనిఖీ చేశారు. మందులు అందుబాటులో ఉన్నా యా? రోజూ రోగు లు ఎంత మంది వస్తున్నారు? తదితర ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. 24 గంటలూ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట డాక్టర్ దినేష్, ల్యాబ్ టెక్నీషియన్ కిశోర్ తదితరులున్నారు.

కల్యాణమస్తుకు దరఖాస్తు చేసుకోవాలి

మొగల్తూరు: వధూవరులు తమ వివాహమైన 30 రోజులలో వైఎస్సార్ కల్యాణమస్తు పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ ఆర్‌సీ ఆనంద్ కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీసీలు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, వీఓఏలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి అర్హులైన వారిని గుర్తించి ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. రానున్న మూడు నెలల కాలంలో తమ తమ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో విచారించి అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తారన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం సుబాషిణి తదితరులు పాల్గొన్నారు.

విపత్తుల నివారణపై అవగాహన

మొగల్తూరు: ప్రకృతి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం ఎన్‌డీఆర్‌ఎఫ్ (జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. నరసాపురం మండలం పీఎం లంకలోని నిర్మలా సీతారామన్ డిజిటల్ భవనంలో ఆ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రకృతి విపత్తు సంభవించినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలిపారు. పరికారాల వినియోగంపై డెమో ద్వారా వివరించారు. తహసీల్దార్ ఫాజిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోకేష్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: నారా లోకేష్ అసందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తున్నారని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ మండిపడ్డారు. శుక్రవారం తాతాజీ తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన మాజీ సీఎం చంద్రబాబు నాయుడు కొడుకును లీడర్‌ను చేయడానికి పడరాని పాట్లు పడుతున్నాడని ఎద్దేవా చేశారు. ముందు లోకేష్ ప్రజల్లో గెలిచి, తెలుగులో స్పష్టంగా మాట్లాడడం నేర్చుకుని అప్పుడు వచ్చి రాజకీయాల గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బెజ్జవరపు నాగరాజు, కొరగింజల శ్రీను, చెన్ను విజయ్, గంటా నరేష్, రేలంగి శ్రీను, పెచ్చెట్టి కృష్ణాజీ, పాలపర్తి కృపానాథ్, పసుపులేటి వీరాస్వామి, పిల్లా శ్రీను, సనమండ శాస్త్రి, అంజుర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల పోస్టుల ఎంపిక వాయిదా

నరసాపురం: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో నరసాపురంలో వివిధ వార్డుల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టుల ఎంపికకు సంబంధించి వెలువరించిన నోటిఫికేషన్ వాయిదా వేస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మళ్లీ మరో నోటిఫికేషన్ విడుదల చేస్తామని గమనించాలని సూచించారు.

గృహసారథులే పార్టీ రథ సారథులు



యలమంచిలిలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

యలమంచిలి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లే పార్టీకి రథ సారథులని జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. కలగంపూడి, యలమంచిలి, దొడ్డిపట్ల గ్రామాలలో శుక్రవారం జరిగిన వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు జోడు గుర్రాల్లా పరుగులు తీస్తున్నాయన్నారు. మన ప్రభుత్వంలో జరిగిన పనులనే మీరంతా కలిసి ప్రజలకు వివరించాలని కోరారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల అవినీతి వలనే తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన సంగతి గుర్తించాలన్నారు. అందువల్ల జగనన్న సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల ద్వారా అవినీతి, లంచగొండి రహితంగా పార్టీలకు, కులాలకు, వర్గాలకు అతీతంగా స్వచ్ఛమైన పాలన అందించారన్నారు. వైఎస్సార్ సీపీలోని ప్రతి నాయకుడు కాలర్ ఎగురవేసి మా జగనన్న ప్రభుత్వం నిష్కళంక ప్రభుత్వమని గర్వంగా చెప్పుకునే అవకాశం మనకు లభించిందన్నారు. సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడు ఓదూరి భాస్కరరావు మాట్లాడుతూ మళ్లీ మన పార్టీ అధికారంలోనికి వస్తేనే మనందరికీ ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తుందన్నారు. సర్పంచ్‌ల ఛాంబర్ పాలకొల్లు నియోజకవర్గ అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, ఎంపీపీ రావూరి వెంకట రమణ, వైస్ ఎంపీపీలు గొల్లపల్లి శ్రీనివాసరావు, కొప్పాడి శ్రీనుబాబు సర్పంచ్‌లు చిలుకూరి సుబ్బారావు, కామిశెట్టి సాయిబాబా, పాలంకి శ్రీనివాసరావు, కవురు గోపి, మేడిది విజయ జ్ఞానమణి, పొన్నమండ నాగరాజు నాయకులు ఉచ్చుల స్టాలిన్, వినుకొండ రవి, గుర్రాల వెంకట్రావు, ఇలపకుర్తి నరసింహారావు (పండు), దొంగ విజయ్‌కుమార్, డేగల సూర్యప్రభ, కల్యాణం గంగాధరరావు, నిమ్మకాయల హిమబిందు పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ

యలమంచిలి: దొడ్డిపట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు ముచ్చర్ల వెంకటరత్నం (బొండియ్య) ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకున్నారు. అలాగే అబ్బిరాజుపాలెం గ్రామానికి చెందిన గుబ్బల విఘ్నేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆ ఇద్దరిని జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ శుక్రవారం వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. అనంతరం దొడ్డిపట్ల చిన్న అయ్యప్ప రోడ్డులో ఉన్న శెట్టిబలిజ రామాలయం 15వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయానికి వెళ్లి దేవేరులను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, పార్టీ నాయకులు సర్పంచ్‌లు ఓదూరి భాస్కరరావు, ఓదూరి శ్రీనివాసరావు, కామిశెట్టి సాయిబాబా, ఉచ్చుల స్టాలిన్, కల్యాణం గంగాధరరావు, కడలి ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

నరసాపురం రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు కృషి చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం ఎంపీపీ మైలాబత్తుల సోనీ అధ్యక్షతన నిర్వహించారు. నరసాపురం మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎన్వీ శివప్రసాద్ మాట్లాడుతూ కేవలంకోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి తీర్మానాలు చేయలేదని అన్నారు. గత సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు అడిగిన సమస్యలు ఎంత మేరకు పరిష్కరించారో వివరించారు. సమావేశంలో చిట్టవరం, బియ్యపుతిప్ప, రుస్తుంబాద, కె బేతపూడి గ్రామాల సర్పంచ్‌లు తాడి లక్ష్మణరావు, సంగాని మోహనరావు, బందెల భారతి, బెల్లపు రోజారమణి, కొప్పర్రు, సరిపల్లి, లక్ష్మణేశ్వరం, తూర్పుతాళ్లు, పసలదీవి ఎంపీటీసీలు పత్తి సంపూర్ణ, చిన్నం వెంకట్రావు, కోలపర్తి రామకృష్ణ, బళ్ల లక్ష్మీదేవి, పులపర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను గృహ సారథుల దృష్టికి తీసుకురండి



సారవలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: తమతమ సచివాలయాల పరిధిలో ఏమైనా సమస్యలుంటే వలంటీర్లు వెంటనే గృహ సారథుల దృష్టికి తీసుకురావాలని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. శుక్రవారం నరసాపురం మండలం సారవ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణేశ్వరం 1,2, వేములదీవి తూర్పు, పడమర, దర్భరేవు సచివాలయాల పరిధిలోని వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు. అనంతరం చామకూరిపాలెం సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్‌బిచర్ల, చామకూరిపాలెం, పసలదీవి, తూర్పుతాళ్ళు 1,2,పీఎంలంక సచివాలయ పరిధిలోని వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రతి సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు, ప్రతి 50 వలంటీర్ పరిధిలో ఇద్దరు గృహ సారథులను నియమించామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన, ఇవ్వని హామీలను కూడా నెరవేర్చుతున్నారన్నారు. కరోనా సమయంలో రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా ఏ సంక్షేమ పథకం ఆపలేదన్నారు. వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిన్నారు. వలంటీర్లు, గృహ సారథులు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత మీదేనన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఈ–పంట నమోదు ప్రక్రియ పూర్తి కావాలి



జిన్నూరులో వరి చేలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు

పోడూరు: పంట చేలకు సంబంధించిన 'ఈ పంట' నమోదు ప్రక్రియను ఈ నెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు సిబ్బందిని ఆదేశించారు. జిన్నూరు గ్రామంలో 'ఈ పంట' నమోదు పూర్తయిన పంట చేలను శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు కోసం రైతులు తమ పరిధిలోని ఆర్‌బీకేల్లో సంప్రదించి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను అందజేసి పంట వివరం, సెల్ నంబరు తెలియపర్చాలని సూచించారు. అలాగే ఈ నెల 20లోగా ఈకేవైసీ పక్రియ పూర్తయ్యేలా చూడాలని జిల్లా వ్యవసాయాధికారి సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి జి.సత్యనారాయణ, వీఆర్‌ఓలు బుజ్జి, జీవీఎన్ నాగరాజు, వీఏఏ సాయికిరణ్ ఉన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు మండలంలోని పలు గ్రామాల్లో గుర్తించిన ఈ పంట సర్వే నెంబర్లను జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. ఈ పంట నమోదు చేసుకోవడం వల్ల రైతులకు పలు ప్రయోజనాలు ఉన్నాయన్నారు. మండలంలోని తిల్లపూడి, శివదేవునిచిక్కాల, లంకలకోడేరు, ఆగర్రు గ్రామాల్లోని ఈ పంట సర్వే నెంబర్లను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయాధికారి ఎస్ అబ్దుల్ రహీం, ఏఈఓ కె.ప్రవీణ్ పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ శిఖర ప్రతిష్ఠ



దేవలో ఆలయ శిఖర ప్రతిష్ఠ చేస్తున్న దృశ్యం

పెనుగొండ: మండలం దేవలో సుబ్రహ్మణ్య స్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రముఖ పండితుడు సంకర మంచి ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో ఉదయం నుంచి గణపతి హోమం, సుబ్రహ్మణ్య స్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ శిఖర ప్రతిష్ఠను గొడవర్తి వెంకటేశ్వరరావు, నాగ శిరోమణి దంపతుల కుమారులు గొడవర్తి సూర్యధ్రువ తేజ్, శ్రావణి దంపతులు నిర్వహించారు.

పెనుమంచిలిలో ధ్వజ స్తంభ పునః ప్రతిష్ఠ

ఆచంట మండలం పెనుమంచిలిలో సీతా లక్షణ హనుమద్ సమేత శ్రీరామచంద్రమూర్తి స్వామి ఆలయ ధ్వజ స్తంభ యంత్ర పునః ప్రతిష్ఠాపనోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం ప్రతిష్ఠ భారీ అన్న సమారాధన నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దేవిరెడ్డి లక్ష్మీ కల్యాణి తెలిపారు. పూజా కార్యక్రమాల్లో సర్పంచ్ గణేషుల శేషవేణి, మాజీ సర్పంచ్ కడియాల పేరీశం (పుల్లాజీ), గణేషుల సుబ్బారావు, దేవిరెడ్డి రాంబాబు, నక్కా వెంకటేశ్వరరావు, కొత్తలంక శ్రీను, భీమనాథం అనంతలక్ష్మీ, ఆలపాటి ధనలక్ష్మీ, ఆలయ ధ్వస్తంభ పునః ప్రతిష్ఠ కమిటీ చైర్మన్ ప్రవా వెంకట రమణారావు, ఈవో ర్యాలీ శ్రీరామచంద్రకుమార్, అర్చకులు అగ్నిహోత్రం శోభనాద్రి పాల్గొన్నారు.

ఘనంగా దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ



భగ్గేశ్వరంలో శ్రీ కనకదుర్గమ్మ విగ్రహప్రతిష్ఠలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఉండే విభిన్న వర్గాల మధ్య ఐక్యమత్యాన్ని చాటుతాయని జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు మండలం భగ్గేశ్వరంలో నూతనంగా నిర్మించిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం నిర్వహించారు. శ్రీనివాస్ పాల్గొని యువజనులు అభినందించారు. రూ.75,116 విరాళంగా అందజేశారు. అనంతరం జరిగిన అన్న సమారాధనలో ఆయన పాల్గొని భక్తులకు ప్రసాదాలు వడ్డించారు.

లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకోవాలి

పాలకొల్లు అర్బన్: పట్టణంలో విలీనమైన కొంతేరు జగనన్న లే అవుట్‌లో శుక్రవారం లబ్ధిదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పట్టా భూమిలో లబ్ధిదారులు పక్కా గృహాలు నిర్మించుకోవడానికి చొరవ చూపాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు కోరారు. ప్రభుత్వం రూ.1.80 లక్షల రుణంతో పాటు, స్త్రీ నిధి ద్వారా మరో రూ.35 వేలు రుణం అందిస్తున్నట్లు వివరించారు. జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులు ముందుకు వస్తే కాంట్రాక్టర్లతో పక్కా ఇల్లు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ సిద్ధాంతి, డీఈ త్రిమూర్తులు, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోటారు సైకిళ్ల ఢీ

పెనుగొండ: పెనుగొండ కళాశాల కూడలి వద్ద శుక్రవారం రెండు మోటారు సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు గాయాలపాలయ్యారు. మార్టేరు నుంచి వస్తున్న తెలంగాణ ఇంటిలిజెన్స్ పోలీసు రామరాజు, పెనుగొండకు చెందిన తోట శ్రీను మార్టేరు వైపు వెళుతుండగా రెండు వాహనాలు ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడిన రామరాజును 108 లో తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాలికి తీవ్ర గాయమైన తోట శ్రీనును తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

హైరిస్క్ పేషెంట్లపై ప్రత్యేక శ్రద్ధ



ఆలమూరు పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు

పెనుమంట్ర: హై రిస్క్ ఏఎన్‌సీలు, ఎనీమియా పేషెంట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు వైద్యాధికారులకు సూచించారు. మండలంలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించి, పీహెచ్‌సీలోగల విభాగాలను తనిఖీ చేశారు. సాధారణ ప్రసవాలు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు, ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాలలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు ఆయన పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీకి డెలివరీ టేబుల్ ఇచ్చిన ఎంపీపీ కర్రి వాసిరెడ్డిని, బీబీవార్మర్ బహూకరించిన దాసరి భాస్కరరావుని, ఇన్‌వర్టర్ అందజేసిన ఆలమూరు బంగార్రాజుని, మంచాలు బహూకరించిన దాతలను జిల్లా వైద్యాధికారి అభినందించారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆలమూరు గ్రామాన్ని ఆయన సందర్శించి జరుగుతున్న స్ప్రేయింగ్, శుభ్రతపై పంచాయతీ సర్పంచ్, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. వైద్యాధికారి ఎం.గంగునాయుడు, ఎస్‌యూఓ జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వైద్య శిబిరం



వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న పి.శ్యామ్‌సుందర్

పాలకొల్లు సెంట్రల్: స్థానిక బీఆర్‌ఎంవీ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో పాలకొల్లు డివిజన్ స్థాయిలో దివ్యాంగ బాలబాలికలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కోసం సమగ్ర శిక్ష, పశ్చిమగోదావరి జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దివ్యాంగ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ త్వరలో ప్రత్యేక అవసరాల బాలబాలికలకు ఉచిత ఉపకరణాలు అందజేస్తామన్నారు. పాలకొల్లు డివిజన్‌లో మొగల్తూరు, నరసాపురం, పాలకొల్లు, యలమంచిలి, పోడూరు, ఆచంట, పెనుగొండ మండలాల నుండి 18 సంవత్సరాలు లోపు వయస్సు ఉన్న బాలబాలికలు సుమారు 100 మంది వరకూ హాజరయ్యారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంఓ ఎ.రామకోటేశ్వరరావు, ఏఎస్‌ఓ సీహెచ్ సుబ్రహ్మణ్యం, పాలకొల్లు ఎంఈఓ ఏవీఎస్‌వీ ప్రసాద్, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు యు.పెద్దిరాజు, ఉపాధ్యాయులు కె.పెద్దిరాజు, ఎన్‌సీసీ ఉపాధ్యాయులు ఆర్‌వి సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



డిగ్రీ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన చాంబర్ కళాశాల విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ డిగ్రీ మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ ఫలితాల్లో చాంబర్స్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. శుక్రవారం బీఆర్‌అండ్‌జీకేఆర్ డిగ్రీ అండ్ పీజీ చాంబర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీఎస్సీ ఫలితాల్లో జి.స్వాతిశ్రీ, కె.సువర్ణకుమారి 9.8, ఎ.హర్షిణి, డి.చైతన్యమణి, ఎం.మౌనిక, టి.సింధు, ఎస్.హేమలత, ఎన్.జోష్ణవి 9.6, ఎం.పూర్ణిమ, ఎం.గాయత్రి, సీహెచ్ హిమవర్షిణి 9.5 పాయింట్లు, బీకాం ఫలితాల్లో సీహెచ్ శ్రీవల్లి 9.7 ఇలా 38 మంది విద్యార్థులు 9.0 గ్రేడ్ పైన సాధించారన్నారు. బీఎస్సీలో 90, బీకాంలో 85, బీబీఏలో 82 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, విద్యార్థుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అత్యుత్తమ ఫలితాలు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ తటవర్తి కృష్ణమూర్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ దేవరపు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యాక్సిడెంట్ కేసులో వ్యక్తికి ఏడాది జైలు

నరసాపురం: దివ్యాంగుడైన బాలుడుని ట్రాక్టర్‌తో గుద్ది అతని మృతి కి కారణమైన కేసులో మొగల్తూరు మండలం కాళీపట్నంకు చెందిన కొత్తపల్లి నాగరాజు అనే వ్యక్తికి ఏడాది జైలు, రూ.2 వేలు జరిమానా విధిస్తూ నరసాపురం అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కె.శ్రీనివాసరావు శుక్రవారం తీర్పు చెప్పారు. 2018 మార్చి 31న దివ్యాంగుడైన 14 ఏళ్ల మార్లపూడి ఏసురాజు తన ఇంటి సమీపంలోని ఖాళీ స్థలంలో ఆడుకుంటుండగా, ట్రాక్టర్‌తో మట్టి తోలుతున్న కొత్తపల్లి నాగరాజు వేగంగా వస్తూ ఏసురాజు మీద నుంచి ట్రాక్టర్ పోనిచ్చాడు. ప్రమాదంలో ఏసురాజు ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి వైద్యం కోసం తరలిస్తుండగా చనిపోయాడు. నేరం రుజువు కావడంతో జడ్జి శిక్ష విధించినట్టు కోర్టు లైజన్ ఆఫీసర్, ఏఎస్సై ఉదయ భాస్కర్ చెప్పారు.

డ్రగ్స్‌రహిత ఆంధ్రప్రదేశ్‌పై అవగాహన



మాట్లాడుతున్న ఎస్‌ఈబీ సీఐ చిరంజీవి

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థులే లక్ష్యంగా డ్రగ్స్ మాఫియా విస్తరిస్తుందని స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్ సీఐ ఎల్ చిరంజీవి తెలిపారు. శుక్రవారం స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌పై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలుగా మారకూడదన్నారు. మత్తు పదార్థాలు చాక్లెట్, ఇతర తినుబండారాల్లో డ్రగ్స్ సప్లై చేస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. ఇలాంటి వారి వివరాలు తెలిస్తే 14500 టోల్ ఫ్రీ నెంబర్‌కు లేదా 94409 02437కు సమాచారం ఇవ్వాలలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్, పిఓ నోబుల్‌రాజ్, ఎస్సై ఖాసిం, రమేష్, అమిత, వీరభద్రం, మహిళా పోలీస్ జ్యోతి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పోడూరులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పోడూరు: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో ప్రజలు సూచించిన సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటున్నామని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పోడూరు గ్రామంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో శివారు ప్రాంతాలైన అంబటివానిచెరువు, నంబూరివారిగరువు, కుమ్మరిగుంట, చంద్రరాజు చెరువు ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ఇంటింటికీ పర్యటించారు. గడిచిన మూడేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో ఆయన ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జగనన్న కాలనీలో ఇళ్లస్థలాలు పొందిన లబ్ధిదారులు వేగంగా పక్కా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేయాలని ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు మహిళలకు, వృద్ధులకు, రైతులకు, యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, ఎంపీటీసీ సభ్యుడు పోడూరి నాగరాజారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, మాజీ వైస్ చైర్మన్ చేకూరి సూరిబాబు, సొసైటీ చైర్మన్ రుద్రరాజు శివాజీరాజు, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయిబాబా, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాలా ఏడుకొండలు, ఏఎంసీ డైరెక్టర్ గంటా గిరిబాబు, తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు, ఆర్ఐ కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.